క్లుప్తంగా

ఘనంగా పల్లకీ సేవ



పెన్నహోబిలంలో లక్ష్మీనరసింహుని పల్లకీ సేవ దృశ్యం

ఉరవకొండ రూరల్: మండలంలోని ప్రసిద్ధిచెందిన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు బాలాజీ స్వామి ఆధ్వర్యంలో పల్లకీ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి మేళతాళాలతో ఆలయం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీపీకి మాతృ వియోగం



పాడెమోసిన విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: ఎంపీపీ విద్యావతి, పార్టీ సీనియర్ నాయకుడు బోర్‌వెల్ నాగిరెడ్డి మాతృమూర్తి మీనాక్షమ్మ (69) శనివారం పట్టణంలోని కుమారుడి స్వగృహంలో కన్నుమూశారు. విషయం తెలియగానే విప్ కాపు రామచంద్రారెడ్డి షెడ్యూల్ కార్యక్రమాల్లో కొన్నింటిని రద్దు చేసుకుని సతీమణి కాపు భారతితో కలసి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాన్ని పాడెపై మోస్తూ శ్మశానం వరకూ వెళ్లారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొని ఉపేంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు నివాళులర్పించారు.

సూక్ష్మ సేద్యంతో అధిక దిగుబడులు



ఫర్టిగేషన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న పీడీ ఫిరోజ్ ఖాన్

కళ్యాణదుర్గం: సూక్ష్మ సేద్యంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్ సూచించారు. కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం మండలాల్లోని ముద్దినాయనపల్లి, ముదిగల్లు, వెంకటంపల్లి, సూగేపల్లి, విట్లంపల్లి, హులికల్లు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్కిప్పర్ కంపెనీ డీసీఓ రాజా, కొఠారి కంపెనీ డీసీఓ రాంబాబు, కళ్యాణదుర్గం ఎంఐఓ మల్లేశుతో కలసి క్షేత్రస్థాయిలో పంటల పొలాలను పరిశీలించారు. 2022–23లో రైతులకు అందించిన డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగంపై తనిఖీ చేశారు. అనంతరం ఫర్టిగేషన్ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. 2023–24 ఏడాదికి సంబంధించిన డ్రిప్, స్ప్రింక్లర్లు కావాల్సిన రైతులు సోమవారం నుంచి ఆయా ఆర్‌బీకేలలో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం కుందుర్పి మండలంలో జగనన్న విద్యా కానుక కిట్లను పీడీ పరిశీలించారు.

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేద్దాం



మాట్లాడుతున్న ఎంపీపీ ఎం.పవిత్ర

డి హీరేహాళ్(రాయదుర్గం): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీపీ ఎం.పవిత్ర అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ హసీనబాను, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎంవన్నూర్‌స్వామి హాజరయ్యారు. ముందుగా శాఖల వారీగా చేపట్టిన ప్రగతి, పురోగతిపై అధికారులు వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి కొరత రానీయకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి చొరవతో ఇప్పటికే శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా 39 గ్రామాలకు రూ.41 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇందులో 22 మెజార్టీ గ్రామాలు మన మండలంలోనే ఉన్నాయన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేల నిర్మాణం పూర్తి చేసే బాధ్యత సర్పంచులు, ఎంపీటీసీలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ బసవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని కెనరా బ్యాంకు అధికారిగా పని చేసి కర్ణాటకలోని గుల్బర్గా శాఖకు బదిలీపై వెళ్తున్న మేనేజర్ వినోద్‌బాబుకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. రెండేళ్లుగా మేనేజర్ చేసిన సేవలను బ్యాంకు సిబ్బంది, రైతులు, ఖాతాదారులు ప్రశంసించారు. అనంతరం మేనేజర్‌ను రైతులు, ఖాతాదారులు సత్కరించారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విప్ ఎంపికైన వలంటీర్లను ఘనంగా సన్మానం చేసి సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులను అందజేశారు. అంతకు ముందు ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజాన్ని మాటలతో కాకుండా చేతల్లో చూపించి అమలు చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థతో ప్రజల ముంగిటకే పాలన తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించాలనే ఉద్దేశ్యంతో వలంటీర్ వ్యవస్థకు జగనన్న శ్రీకారం చుట్టారన్నారు సీఎం ఆశయాలకు అనుగుణంగా వలంటీర్లు సైతం కులమతాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సేవలందిస్తూ అందరి ప్రసంశలు పొందుతున్నారన్నారు. సేవాదృక్పథంతో సేవలందిస్తున్న వలంటీర్లకు భవిష్యత్తులో మంచిరోజులొస్తాయన్నారు.



వలంటీర్లకు అవార్డులను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

వలంటీర్లను ఎవరూ తొలగించలేరు..

వలంటీర్లను నీవు కాదు కదా... మీ తాత కూడా తొలగించలేడని చంద్రబాబునుద్దేశించి విప్ ఘాటుగా విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు మీకు పాడికట్టి భూస్థాపితం చేస్తారని, వలంటీర్లను పీకే అవకాశం ఇవ్వరన్నారు. ఎవరూ లేని సమయంలో వలంటీర్లు ఇంటి తలుపులు కొడతారని, వారికి పిల్లను ఇవ్వరని హేళనగా, అవమానకరంగా మాట్లాడిన తప్పునాయుడికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అంది ప్రభుత్వానికి మంచి పేరొస్తుండటంతో చూసి ఓర్వలేని తప్పునాయుడు, టీడీపీ దొంగలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని కాపు మండిపడ్డారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ఏం చేశాయో... ప్రతి పనికి ఎంత దోచుకున్నాయో ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మానాయక్, తహసీల్దార్ రజాక్‌వలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్, జెడ్పీ సభ్యురాలు పద్మావతి, వైస్ ఎంపీపీ లీలావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టికే శవరెడ్డి, ఎంపీటీసీ వన్నూరుసా, సర్పంచులు ఫణీంద్రగౌడ్, వన్నూరమ్మ, డాక్టర్ సోమన్న, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, కో ఆప్షన్ మెంబర్ సర్మాస్ పాల్గొన్నారు.

వలంటీర్లకు పురస్కారాలు రేపు

విడపనకల్లు: స్థానిక ఎంపీడీఓ కార్యలయం ఆవరణలో సోమవారం మండల కేంద్రంలోని వలంటీర్లుకు సేవా వజ్ర,సేవా రత్న,సేవా మిత్ర పురస్కారాలు అందజేస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేస్తారన్నారు. కార్యక్రమానికి మండలంలోని సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

చంద్రబాబుకు పిచ్చి పట్టింది





కళ్యాణదుర్గం, కంబదూరులో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి చంద్రబాబుకు పిచ్చి పట్టిందని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరిట ఇస్తున్న పక్కా ఇంటి స్థలాలు సమాధులు కట్టుకోవడానికి కూడా పనికిరావంటూ చంద్రబాబు మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడంపై కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం టీ సర్కిల్‌లో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, రూరల్ మండల సచివాలయ కన్వీనర్ ఆంజనేయులు, సర్పంచు బాపూజీ, నాయకులు సోమనాథ్‌రెడ్డి, బిక్కి హరి, కేశవ్ గౌడ్, ఉమాపతి, జోసెఫ్ కిశోర్ తదితరులు మాట్లాడుతూ పేదల ద్రోహి చంద్రబాబు.. మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ...పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఒక్కరోజైనా పేదల గురించి ఆలోచించాడా అని నిలదీశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న సారథ్యంలో కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. 2024 ఎన్నికల్లో మహిళలే టీడీపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హబీబ్, రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు అప్జల్, వక్ఫ్ బోర్డు సభ్యుడు షెక్షా, రాము, ఓబిలేశు, మెప్మా పట్టణ అధ్యక్షురాలు హేమ, ఎంపీటీసీ హనుమంతరెడ్డి, మల్లికార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్షమాపణ చెప్పాలి..

కంబదూరు: రాష్ట్ర మహిళలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప డిమాండ్ చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ విషయంలో పేద, బడుగు, బలహీన ప్రజల మనోభావాలు దెబ్బతినేలా చంద్రబాబు చేసిన అనుచిత వాఖ్యలను వారు ఖండించారు. పేదలందరికీ చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శనివారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహ వద్ద నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమార్, మల్లేష్, బసప్ప, నాయకలు కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, మల్లూరి వెంకటేశులు, విల్సన్, వెంకటప్ప, ఫయాజ్, అబ్బాస్, వార్డు మెంబర్ రాజు, కిరణ్, ఒంటారెడ్డిపల్లి హనుమంతరాయుడు, వెంకటేశులు, బేల్దారి రామకృష్ణ, చంద్ర, రామస్వామి, క్రాంతి, ఓబగానిపల్లి చెన్నకేశువులు, రాయుడు, ఎరికల ముత్యాలు, డీలర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

కూడేరు: మండలంలోని మరుట్ల–3వ కాలనీ, ఉదిరిపికొండ తండా గ్రామాల మధ్య నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కార మార్గం లభించింది. శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జవహర్ కుమార్ , ఎంపీపీ నారాయణ రెడ్డి, ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ ఆ గ్రామాలకు వెళ్లి ప్రజలతో చర్చించారు. సీపీడబ్ల్యూఎస్ స్కీం నుంచి పైపులైన్ ద్వారా ఆరుగంటల సేపు మరుట్ల–3కి, మరో ఆరు గంటలు తండాకు వదులుతామని అధికారులు చెప్పడంతో రెండు గ్రామాల ప్రజలు అంగీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాషా, వైఎస్సార్ సీపీ నేతలు నాగరాజు, దేవేంద్ర, సిద్ధారెడ్డి, సత్యనారాయణ, వెంకటరామి రెడ్డి, ఏఎస్ఐ రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషిచేయాలి

వజ్రకరూరు: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సర్పంచు మోనాలిసా, తహసీల్దార్ అనిల్‌కుమార్ సూచించారు. మండలంలోని బోడిసానిపల్లితాండాలో బాల్యవివాహాల నిర్మూలనపై శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలన్నారు. బాల్యవివాహాలు జరిపినా, ప్రోత్సహిం చినా చట్టరీత్యానేరమన్నారు. ఎక్కడైన బాల్యవివాహాలు జరుగుతుంటే వెంటనే అధి కారులకు సమాచారం అందించాలని కోరారు. ఆడపిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, వీఆర్వోలు సుబ్బారావు, అరుణ, సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

రాయదుర్గం: పట్టణంలోని ముత్రాసకాలనీలో చౌడమ్మదేవి విగ్రహ ఏర్పాటుకు సతీమణి కాపు భారతితో కలసి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రూ. లక్ష విలువచేసే చెక్కు శనివారం అందజేశారు ఇటీవల విప్ ఆ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరీ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, సహకరించాలని కాలనీ వాసులు ఆయనకు విన్నవించారు. స్పందించిన విప్ విగ్రహాన్ని ఎంపిక చేశాక, ఖరీదు తనకు చెప్పాలని వారికి సూచించారు. కాలనీవాసులు శనివారం ఫోన్ చేసి రూ.లక్ష విలువచేసే విగ్రహాన్ని కొనుగోలు చేశామని చెప్పగానే, నేరుగా వారివద్దకే చేరుకుని విరాళం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా విప్ దంపతులను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. మంచి చేసిన మీకు అన్నీ వేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడారు.. సేవతోనే సంతృప్తి సాధ్యమన్నారు. సంపద కోసం కాకుండా సేవ కోసమే తాను ఉద్యోగాన్ని వదలి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మంచిచేశాం కాబట్టే ప్రజలంతా మూడుసార్లు ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలక్ష్మి, బండి అజయ్, మమత, పట్టణ కన్వీనర్ ముస్తాక్, వార్డు సచివాలయ కన్వీనర్ బుజ్జి, కాంట్రాక్టర్ సత్యనారాయణరెడ్డి, ఇన్‌చార్జులు ఆనందు, తిమ్మారాజు, కాలనీ వాసులు ఆంజనేయులు, నరసింహులు పాల్గొన్నారు.



రూ.లక్ష చెక్కును కాలనీవాసులకు అందజేస్తున్న విప్ కాపు

ఫీల్డ్ అసిస్టెంట్‌పై టీడీపీ నాయకుల దాడి

ఉరవకొండ: మండలంలోని మోపిడి గ్రామానికి చెందిన ఓ టీడీపీ నేత అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్‌పై దాడికి తెగబడ్డాడు. వివరాలు.. మోపిడి గ్రామానికి చెందిన చిన్న గోవిందు, ఉమేష్, జయన్న, శేషప్ప అన్నదమ్ముల పిల్లలు. వీరి పొలానికి వెళ్లే రహదారి విషయంగా కొంత కాలంగా వివాదం నడుస్తోంది. జయన్న, శేషప్ప దౌర్జన్యంగా చిన్నగోవిందు, ఉమేష్ పొలాల మీదుగా సంచరిస్తూ ఇబ్బంది పెట్టేవారు. దీనిపై ఇరువర్గాలు ఘర్షణ పడి శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. చిన్న గోవిందు, ఉమేష్‌కు మద్దతుగా గ్రామ సర్పంచ్ సిద్దార్థ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ వచ్చారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేత దగ్గుపాటి సురేష్... స్టేషన్ బయటే ఆనంద్‌పై విరుచుకుపడ్డాడు. విచక్షణారహితంగా దాడి చేశాడు. విషయం తెలుసుకున్న కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, వైస్ ఎంపీపీ నరసింహులు, ఉపసర్పంచ్ వన్నప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, రాయంపల్లి ఎర్రిస్వామి, వ్యాసాపురం ఉలిగన్న, అయ్యర్‌దాదు తదితరులు పోలీసు స్టేషన్‌కు చేరుకుని బాధితుడితో కలసి సర్పంచ్ సిద్దార్థ సమక్షంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి కారకుడైన టీడీపీ నేతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

కళ్యాణదుర్గం/శెట్టూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీల్లో థర్డ్ ఆప్షన్ కింద చేపట్టిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందిని హౌసింగ్ పీడీ కేశవనాయుడు ఆదేశించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి, శెట్టూరులోని జగనన్న లేఅవుట్‌ను డీఈఈ శైలజ, ఏఈ రామ్మోహన్‌తో కలసి శనివారం ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. కాలనీలో ఇంటి స్థలం పొందిన ప్రతి ఒక్కరూ త్వరతగతిన ఇళ్లను నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. శెట్టూరు సచివాలయంలో లబ్ధిదారులతో సమావేశమై మాట్లాడారు. జగనన్న లే అవుట్లలో తొందరలోనే బోరు వేయిస్తామని గృహ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. బిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం ఉండబోరాదన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శెట్టూరులో జరిగిన కార్యక్రమంలో హౌసింగ్ డీఈ శైలజ, తహసీల్దార్ ఫణికుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగవతి, ఎంఈఓ శ్రీధర్, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

త్వరగా నిర్మించుకోవాలి

కళ్యాణదుర్గం/బ్రహ్మసముద్రం/ఉరవకొండ/వజ్రకరూరు: జగనన్న కాలనీ లో ఇళ్లను త్వరతగతిన నిర్మించుకోవాలని మండల ప్రత్యేక అధికారిణి, సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న సూచించారు. కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లిలో శనివారం జగనన్న లే అవుట్‌లో పట్టాలు పొందిన 49 మంది లబ్ధిదారులకు మార్కింగ్ ఇచ్చారు. ఎంపీడీఓ బాలాజీ, సర్పంచు శోభారాణి, హౌసింగ్ ఏఈ లోక్‌నాథ్ చౌదరి, వీఆర్వో వీరాంజినేయులు, పంచాయితీ కార్యదర్శి అనీల్, స్థానిక నాయకుడు సోమశేఖర్‌రెడ్డితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- బ్రహ్మసముద్రం మండలంలోని ముప్పలకుంట జగనన్న లేఅవుట్‌ను స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ వెంకటనాయుడు , హౌసింగ్ అధికారులు శనివారం పరిశీలించారు. పనులు వేగవంగం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్, నాయకులు బొజ్జప్ప, విరుపాక్షి, నాగేంద్ర, జానీ, నల్లప్ప, పంచాయతీ కార్యదర్శి కవిత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వినోద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- ఉరవకొండ పట్టణంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల వెనుక వైపు ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులు గృహనిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, తహసీల్దార్ సయ్యద్‌షాబుద్దీన్‌లు సూచించారు. శనివారం హౌసింగ్‌డే సందర్భంగా జగనన్న లేవుట్‌లో వారు పర్యటించారు. హౌసింగ్ ఏఈ గోపి , వార్డు సభ్యుడు వశికేరి మల్లి, ఏడీ పద్మజ, వైకేపీ ఏసీ శివయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించా రు. ఈసందర్భంగా గ్రామంలోని జగనన్న కాలనీలో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటి ంచారు. ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కు మార్, సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, ఎంపీటీసీ పాపన్న, హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి, నాయకులు లాలెప్ప, తిప్పన్న, వీఆర్వోలు, గ్రామకార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



గూబనపల్లిలో గృహ నిర్మాణాలు పరిశీలిస్తున్న పీడీ కేశవనాయుడు, డీఈఈ శైలజ

స్వచ్ఛ రాయదుర్గం లక్ష్యం కావాలి



ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి

రాయదుర్గంటౌన్: స్వచ్ఛ రాయదుర్గం మన లక్ష్యం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి సూచించారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ మిషన్ సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్ కింద పట్టణంలోని ఆస్పత్రి వెనుక 4వ వార్డులో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్(ఆర్ఆర్ఆర్) సెంటర్‌ను శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి వారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలోని పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, పుస్తకాలు, పేపర్ అట్టలు, కాగితాలు, దుస్తులు ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, వార్డు శానిటరీ సెక్రటరీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ఉరవకొండ: మండలంలోని చిన్నముస్తూరు మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశానికి అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రశస్తకుమారి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 22 నుండి జూన్ 7 లోపు httpr://apm-r.apcfrr.in. httpr:cre.ap.gov.in వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతిలో సాధించిన మార్కులు, రిజర్వేషన్ ప్రకారం ప్రవేశాలు ఉంటాయన్నారు.

స్థలం కేటాయించండి

ఉరవకొండ: పట్టణంలో భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని భగీరథ ఉప్పర సంఘం నాయకులు శనివారం సర్పంచ్ లలితమ్మ, ఈఓ గౌస్‌సాహెబ్‌కు విన్నవించారు. ఆ సంఘం అధ్యక్షుడు ధనంజయ, ఉపాధ్యక్షుడు ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శి రాజేష్, సహాయకార్యదర్శి విజయేంద్ర, కోశాధికారి ఎర్రిస్వామి, సభ్యులు భాస్కర్, మధు, బాలకృష్ణ పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీపడొద్దు

కుందుర్పి: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తోన్న దుస్తులు, బ్యాగులు, పుస్తకాల నాణ్యత విషయంలో రాజీపడొద్దని జిల్లా (జేవీకే-4) ప్రత్యేక అధికారి ఫిరోజ్‌ఖాన్ సూచించారు.శనివారం ఆయన ఎమ్మార్సీని ఆస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలో ఉన్న పుస్తకాలు, దుస్తులు, బ్యాగుల నాణ్యతను పరిశీలించారు. మండల వ్యాప్తంగా 7,167 మంది విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, దుస్తులు మంజూరు చేసినట్లు ఎంఈఓ ఓబుళపతి తెలిపారు. కార్యక్రమంలో మండల సీఆర్‌పీలు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రకరూరులో మోస్తరు వర్షం

వజ్రకరూరు: మండల కేంద్రం వజ్రకరూరులో శనివారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం 7గంటలకు ప్రారంభమైన వర్షం రాత్రి వరకూ కొనసాగింది. ఇక వ్యవసాయ పనులు చేసుకోవచ్చని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రతి పేద మహిళనూ సంఘాల్లో చేర్పించాల్సిందే

కుందుర్పి: ఐకేపీ సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఇప్పటి వరకూ మహిళా సంఘాల్లో చేరని నిరుపేద మహిళలను సత్వరం సంఘాల్లో చేరేలా అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ రాధారాణి సూచించారు. శనివారం ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు సంఘాల బలోపేతం, నూతన సంఘాల ఏర్పాటును వివరిస్తూ కుందుర్పిలో ర్యాలీ నిర్వహించారు. సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకొంటునే రుణాల రికవరీలోనూ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలోనే సమావేశాలు నిర్వహించి కొత్త సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం హుసేన్, ఎల్‌సీ సీసీ కామరాజు, సీసీలు తిమ్మప్ప, మహదేవి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరాఫరాలో అంతరాయం

రాయదుర్గం రూరల్: మండలంలో శుక్రవారం రాత్రి గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ దెబ్బకు డి.కొండాపురం, గ్రామదట్ల, టి.వీరాపురం గ్రామాల్లో శుక్రవారం రాత్రి 8 గంటలకు పోయిన కరెంట్ , శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు వరకూ రాలేదు. విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్లు , లైన్ మెన్లు స్థానికంగా లేకపోవడం, పట్టణాల్లో నివాసం ఉండడంతో గంటల తరబడి విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఏర్పడినా సకాలంలో స్పందించడం లేదని గ్రామీణ ప్రాంత రైతులు, గృహవిద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక



రాయదుర్గంటౌన్: 25 ఏళ్ల క్రితం చదువుకున్న పాఠశాల వేదికగా పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ మధుర ఘట్టం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కృతమైంది. 1996–98 బ్యాచ్ ఇంటర్ సైన్స్ గ్రూపు విద్యార్థులు శనివారం కళాశాలలో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. అప్పటి అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. అనంతరం అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి అధ్యాపకులు భీమరెడ్డి, హనుమంతరెడ్డి, గురుదేవ్, గోవిందరాజులు, మోహన్‌బాబు, పూర్వ విద్యార్థులు దొడగట్ట ఆంజనేయులు, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, మద్వరాజ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో ఆర్థిక పురోగతి

కుందుర్పి: గ్రామీణ మహిళలు కుట్టు శిక్షణతో ఆర్థిక పురోగతి సాధించేందుకు ఆస్కారముందని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ రాధారాణి అన్నారు. శనివారం మండలంలోని మలయనూరులో ఎస్కే చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సున్నా వడ్డీ రుణాలతో మహిళలు కుటీర పరిశ్రలు ఏర్పాటు చేసుకుని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. ఎస్కే చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు లెనిన్‌బాబు, ఏపీఎం హుసేన్, హెచ్ఎం సునీత, ట్రస్టు సభ్యులు, శిక్షకురాలు పాల్గొన్నారు.

వృద్ధురాలికి చేయూత

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలో వృద్ధురాలు పింజరి లాలెమ్మకు 15వ వార్డు సభ్యుడు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నాయకుడు వశికేరిమల్లికార్జున శనివారం నిత్యావసర సరుకులు, మందులు, నగదు అందించి చేయూతనిచ్చారు. లాలెమ్మకు ప్రభుత్వం ద్వారా పింఛన్ మంజూరు అవుతున్నా తీవ్ర అనారోగ్యంతో గత నెల కన్పించకుండా పోయింది. దీంతో పింఛన్ సైతం వెనక్కి వెళ్ళిపోయింది. వృద్ధురాలి జాడ తెలుసుకుని, ఆమెను ఉరవకొండకు తరలించి ఏప్రిల్, మే నెలకు సంబంధించి వైస్ ఎంపీపీ నరసింహులు, ఎంపీడీఓ చంద్రమౌళి చేతులమీదుగా పింఛన్ అందేలా చేశారు.